
అప్పటికి అయిదోసారి నేనా పాఠాన్ని ఆ క్లాస్‌కు చెప్పడం. వీళ్ళకు అర్థమయ్యేట్టు చెప్పేకన్నా బజారోకి వెళ్ళి నాలుగు బండరాళ్ళను ఏరి, ఓ సంవత్సరంపాటు కష్టపడితే వాటికి డాక్టరేట్ ఇప్పించవచ్చు. తల పగిలిపోతోంది. అడిగే ప్రశ్నలకు ఒక్కడూ సరైన జవాబు చెప్పడు. కళింగ యుద్ధం ఎప్పుడు జరిగిందిరా అంటే నలభై మందీ నలభై సంవత్సరాలు చెప్పారు. దాంతో అసలా యుద్ధం జరిగిందో లేదో, ఒకవేళ జరిగితే ఎప్పుడు జరిగిందో నాకే అంతుపట్టకుండా అయిపోయింది.



# ఉమాష్టారి కథ

వేములపల్లి మోహనరావు

పి.వి. కృష్ణారావు

లాభంలేదు వీళ్ళకిలా ఎంతగా అర్థంకాని పాఠాలు చెబుతూ కూర్చుంటే మరో రెండేళ్ళ నా మొదటి తద్దినం పెట్టవలసి వస్తుంది. ఇంకా నేను పెళ్ళాడని నా భార్య ఖర్మకొద్దీ ఈ హైస్కూలుకు వచ్చి పడ్డానుగానీ లేకపోతే నా ఎమ్మే డిగ్రీకి, నా పర్సనాలిటీకి తగ్గట్టు ఏ కాలేజీలోనో హాయిగా సూటూబూటూ వేసుకుని అందమైన ఆడపిల్లలవైపు చూస్తూ, లెక్చర్లిస్తూ వెలగవలసినవాడ్ని కాదూ!

అసలీకంతా మా మామయ్య చేశాడు. పేరుకు పెద్ద రాజకీయ నాయకుడేగాని కొంత మేనల్లుడికి ఉద్యోగం కావల్సివచ్చే సరికి ఆయన రాజకీయాలు ఎందుకూ పనికి రాలేదు. డిగ్రీ పట్టుకుని ఆయన దగ్గర కెళ్తే వచ్చే సంవత్సరం చూద్దాం- అందాకా ఆ స్కూల్లో పని చెయ్యి అనుభవం వస్తుంది అని ఈ పల్లెటూళ్లో వేయించేశాడు. నేను వచ్చే సంవత్సరందాకా బతికేవుంటేమాట కదా! వీళ్ళతో అరిచీఅరిచీ ప్రాణం పోతోంది ఉసూరుమంటూ కుర్చీలో కూలబడ్డాను. ప్యూన్ వచ్చాడు టెలిగ్రాం తీసుకుని. అది మామయ్య దగ్గర్నుంచి. బెజవాడలో ఓ కాలేజీలో ఉద్యోగం వేయించాననీ. వెంటనే బయల్దేరి రమ్మనీ. నా కళ్ళను

నేనె నమ్మలేకపోయాను ఒక్క నిమిషం క్లాసంతా ఎగిరి గంతులు వేయాలనిపించింది. గది పై కప్పు నుండి కోతిలా వేళ్ళాడాలనిపించింది. టెలిగ్రాం తెచ్చిన ప్యూన్‌ని ముద్దు పెట్టుకోవాలనిపించింది.

వెంటనే హెడ్‌మాస్టర్‌తో విషయం చెప్పి ఆయన అభినందనలను స్వీకరించి మూటా ముల్లే సర్దుకుని ఆ సాయంత్రం బయల్దేరాను. ఎంతో బిజీగా ఉండే మామయ్య నా కోసం స్టేషన్‌కు రావడం నాకొంచెం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆయన నన్ను తిన్నగా ఊరి బయట విసిరేసినట్టున్న ఓ యింటికి తీసుకువెళ్ళాడు. చిన్న బంగళా అది. ముందు విశాలమైన పూల తోట, చుట్టూ ఎతుగా కాంపౌండ్. మిగతా ఇళ్ళతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఉంది. లోపలంతా అల్ట్రా మోడర్న్ ఫర్నిచర్, కార్పెట్లు, ఏసీలు.

"బావుంది ఎవరిదీ ఇల్లు" అడిగాను.

"ఇంకెవరిదీ. నీదే."

"వాట్ ?" అవునన్నట్టు తలూపాడాయన.

కళ్ళెగరేస్తూ అన్నాను-

"ఏం మామా ! ఏమిటి విశేషం. ఇంద్ర భవనం లాంటి ఇల్లు మేనల్లుడి కివ్వవలసిన అవసరం కూతుళ్ళు లేని నీకు కలిగిందంటె నేన్నమ్మను. ఏదో ఉంది మొత్తానికి. రాత్రిళ్ళు రోజూ రంభా ఊర్వశులతో డాన్సు ప్రోగ్రాంలు ఎంజాయ్ చేస్తున్నావా ఏం కథ."

"ఎడిశావ్‌లేరా" చిన్నగా నవ్వి సిగరెట్ వెలిగించాడాయన.

మా ఇద్దరి ధ్యా అరమరికలు లేవు. వయసు. వరసా మా స్నేహానికి ఎప్పుడూ అవరోధం కాలేదు. నలభై పైన పడుతున్నా ఆయన ఇంకా కుర్రవాడిలాగే కనిపిసాడు.

"నేనింకా మీ ఇంట్లోనే అత్తయ్యకు

---

అజ్ఞాన మనేది మనసుకు రాత్రి వంటిది. ఆ రాత్రిలో తారా చంద్రులు కూడా ఉండరు.

—కన్‌ఫ్యూషియస్

* * *

కళ సంపదకు కూతురు లాంటిది.

—జె. జె. వింక్‌ల్‌మన్

---

చేదోడు వాదోడుగా ఉండిపోదామనుకుంటున్నాను. పాపం అసలే అనారోగ్యం కదా తనకి."

"నీ కలాంటి తెలివి తక్కువ ఆలోచనలు పుష్కలంగా వస్తాయని ముందే తెలిసి ఈ ఇల్లు అద్దెకు తీసుకున్నాను. నీకు మాతో ఉండడం కష్టమౌతుందనీ, స్టూడెంట్లూ వాళ్ళూ వస్తూ పోతుంటారనీ. కావాలంటే అప్పుడప్పుడూ వచ్చి తనను చూసి పోతుంటావనీ ఆవిడకు నచ్చచెప్పేసరికి నా తలప్రాణం తోక కొచ్చింది."

"అది సరే. అసల్నీ ఉద్దేశ్యమేమిటి ?"

ఆయనింకా దక్షిణ నాయకత్వం వదలనట్టే ఉంది. ఆ విషయం ఆయన నోటి వెంటే వినడం నాకు సరదా.

"ఓరి వెధవా, ఆ మాత్రం తెలీదురా నీకు? పగలంతా ఈ ఇల్లు నీది. రాత్రిళ్ళు మాత్రం నాది. ఫ్రెండ్సూ, వాళ్ళు వస్తుంటారు అప్పుడప్పుడూ పేకాటా, మందు పార్టీలూ."

"నథింగ్ డూయింగ్ మామయ్యా. నాకు తెలుసు నీ వేషాలు. కాని ప్రస్తుతం నేను బాధ్యత గల ఓ లెక్చరర్ని. నేనుండే చోట నీ చిలక్కొట్టుళ్ళు పనికి రావు. జాగ్రత్త."

"అంతేనంటావా" అన్నాడు.

అంతేనన్నాను అభినయిస్తున్న సీరియస్‌నెస్‌ను జారిపోనివ్వకుండా



సైలెం చూసుకున్నాడు.

"సరే పద. స్టేషన్‌లో దిగబెట్టివస్తాను. వచ్చినదార్నే పోయి ఆ పల్లెటూళ్ళో బళ్ళో చేరిపో. ఇక్కడ నీ ఉద్యోగం హుష్ కాకీ."

ఇద్దరం గట్టిగా నవ్వుకున్నాం కాసేపు.

"చూడూ నేనేదో వారానికో పది రోజులకో ఓ తోడు తెచ్చుకుంటాను. నువ్వు గనక బిజీగా ఉంటే వరండాలో లైటు తీసెయ్. ఖాళీగా ఉంటే వేసి ఉంచు. అదే మన సిగ్నల్. ఓ. కే."

"సరే ఇంతకీ ఇల్లు ఎవరిది. అద్దె ఎంత కట్టాలి ?" అడిగాను.

"అదంతా నేను చూసుకుంటాను. నీకేం సంబంధం లేదు."

"ఊరికి ఇంత చివర్లో తీసుకున్నావ్. నేను రోజూ కాలేజీకి ఎలా వెళ్ళేది" అన్నాను కాస్త కోపంగా.

"నా పాత ఫియట్ కారు ఉంది. అది వాడుకో. నేనీమధ్యనే కొత్తది కొన్నాను.

"మరి పెట్రోలు ?"

"ఒరేయ్.... వచ్చి నా నెత్తినెక్కరా. నీకు ఇల్లిచ్చి. కారిచ్చి. ఉద్యోగమిచ్చి ఆఖరికి పెట్రోలుకూడా నేనే పోయించనా.... పుణ్యానికైతే ఇంకోప్పుట్టెడు కొలవమన్నాడట నీలాంటి ప్రబుద్ధుడు మేనమామనే ఇంత డిమాండ్ చేసున్నావ్. రేపొద్దున పిల్లనిచ్చే మామ ఒంటిమీద బట్టలు కూడా మిగల్చవల్లే ఉంది...."

"సరే లేవయ్యా. పెట్రోలు నువ్వే పోయించుకో అని చెప్తే పోయేదానికి ఇన్ని సాధింపులెందుకు. సరే అలాగే కానీ" అన్నాను నేను.

ఆ సాయంత్రం వెళ్ళి అత్తయ్యకు కనబడి పరామర్శించి, మామయ్య చెప్పమన్నవన్నీ -తుచ- తప్పకుండా వల్లించి, కారు తెచ్చేసుకున్నాను. ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. మర్నాడు పొద్దున్నే కారు శుభ్రంగా కడిగి, స్నానం చేసి ట్రిమ్‌గా తయారై పదింటికలా కాలేజీ చేరుకున్నాను. కుర్రవాళ్ళు సింహద్వారం దగ్గర గుంపులుగా చేరి ఘన స్వాగతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. నా పేరు రాయబడిన దిష్టిబొమ్మ ఒకటి ఓ చెట్టుకొమ్మకు ఉరితీయబడింది. నాకు కాళ్ళు వణికాయి కారు దిగగానే ఒకడు గుంపులో నుంచి అరిచాడు. "ఏ ఊరు గురూ మంది ?"

"తప్పుకోండి, తప్పుకోండి, డొక్కు కార్లో బక్క మాష్టారొస్తున్నారు. అవునూ ఎప్పుడు రిజైనిచ్చేస్తున్నారట ?"

ఎందుకు వీళ్ళకీ అకారణ శత్రుత్వం? నేనెవరో తెలియకుండానే నన్ను బద్ధ శత్రువుగా పరిగణిస్తున్నారు. ఎక్కడుంది లోపం ?

ప్రిన్సిపాల్ రూంలోకి అడుగు పెట్టేటప్పటికే స్నానం చేసినట్టు పూర్తిగా తడిసిపోయాను చెమటతో. సాదరంగా ఆహ్వానించా రాయన కుశల ప్రశ్నలు వేశారు. అపాయింట్ మెంట్ ఆర్డర్ చేతికిచ్చి ఈ రోజే మంచిది, క్లాస్ తీసుకోవాలన్నారు. టైం టేబుల్ చూసి ఓసారి పరికించి, కొంచెం సేపు దగ్గి, కళ్ళజోడు తీసి తుడుచుకుని, "మొదటి క్లాసే సీ ఈ సీ పడిందే" అని గొణిగారు. "ఫర్వాలేదులెండి. నేనే స్వయంగా వస్తాను. వచ్చి మిమ్మల్ని ఇంట్రడ్యూస్ చేస్తాను. ఫర్వాలేదు. మరేం భయం లేదు. కంగారుపడకండి. అబ్బే గింట్లో ఏముందీ!" నాకు అనుమానం వచ్చింది ఆయన కూడా నాలాగే వణుకుతున్నారేమోనని.

మేము కారిడార్‌లోకి వచ్చేసరికి అక్కడంతా ఖాళీగా ఉంది ఒక్క స్టూడెంటూ కనబడలేదు. 'చూశారా మన డిసిప్లిన్' అన్నట్టు ప్రిన్సిపాల్ నావైపు గర్వంగా చూసి కోటు సర్దుకున్నారు. నాకెందుకో అది తుఫాను ముందు ప్రశాంతత లాంటిదనిపించింది. నేనేదో శ్మశానంలో ఉన్నట్టు అయిపోతున్నాను అంతకుముందు ఎంతో కోలాహలంగా ఉన్న ఆ ప్రదేశం అలా నిశ్శబ్దమైపోవడం చాలా అసహజంగా ఉంది.

క్లాస్ రూం తలుపు తెరిచి నిలబడ్డారు ప్రిన్సిపాల్‌గారు. పిల్లి మెళ్ళో గంటకట్టేది ఆయనో. నేనో తెలియనట్టు. ముందు ఆయన వెళ్తారని నేనూ, నేను వెళ్తానని ఆయనా అలా నిలబడిపోయాం కాస్సేపు లోపల ఎవరూ లేనట్లున్నారు. సూది పడితే వినిపించేంత నిశ్శబ్దంగా ఉంది. నా కాశ్చర్యం వేసింది. క్లాసు మొత్తం తలలు వంచుకుని ప్రార్థన చేస్తున్న మునుల్లా కూర్చున్నారు. మేము లోపలికి రావడం చూసి సంతాప సభలో మౌనం పాటించడానికి లేచినట్టు నిలబడ్డారు. ప్రిన్సిపాల్ గారిమీద నాకు అంతులేని గౌరవం జనించింది. ఆయన నా గురించి రెండంటే రెండే ముక్కలు చెప్పి దాదాపు పరుగెడుతున్నట్టుగా వెళ్ళిపోయారు.

నాకేం చెయ్యాలో తోచక ముందు బ్లాక్ బోర్డు తుడిచాను. తర్వాత చాక్‌పీస్‌ను నలుపుతూ కూర్చున్నాను మొదటిసారి క్లాస్ ఎలా తీసుకోవాలి అని నేను వెలిబుచ్చిన సందేహానికి, మా మాస్టారిచ్చిన అమూల్యమైన సలహా ఒకటిగుర్తొచ్చింది- "చూడు బాబూ, మొదటి రాత్రీ. మొదటి క్లాసూ రెండూ ఒకటే. దేనికీ ఓ నిర్దిష్టమైన పద్ధతీ, వ్యవహారం, ఇలా మొదలు పెట్టాలీ

## విజయోస్తు!

నరక దైత్యుని తెగటార్చి సురల మునుల
నరుల గాచిన అల వీరనారి-సత్య
భామ కీర్తికి శాశ్వత వైజయంతి
వైన దీపావళీ! స్వాగతాస్తి నీకు!
బాణసంచాల ఫెళఫెళార్భటులె నీకు
నిక్కమగు స్వాగతార్భటే ధక్కలు గద —
కాంతి లోకాలనుండి ప్రక్కదలి నేల
కాలుమోపుమ! ఈ పుణ్యకాలమందు

ఎంత తేజస్విని వౌ కాని యీవు తల్లి!
కటికి చీకటిరాతిరి కడుపులోన
కోటి కోటుల దివ్వెలు కుట్మలించి
దీప జగతిగమారె ధాత్రీతలంబు.

జనుల నజ్ఞానముననుండి జ్ఞానమునకు
సంతమసముననుండి తేజస్సునకును
జేర్ప ప్రతివత్సరమును నేంచేయు దీప
పర్వమా! నీకు విజయంబు ప్రాపమౌత!

—శనగన నరసింహస్వామి

ఇలా సాగించాలీ ఇలా ముగించాలీ అని సూత్రాలేం లేవు. అవి మనిషి మనిషికీ మారుతుంటాయి. కానీ ఒక్కటి గుర్తుంచుకో. ఏ నిమిషంలోనూ భయపడకు."

థాంక్స్ మాసారూ అని మనసులో అనుకుని గొంతుసవరించుకున్నాను గంభీరంగా

హఠాత్తుగా ప్రిన్సిపాల్, ఇద్దరు పోలీస్ ఆఫీసర్లూ క్లాస్‌లోకి వచ్చేశారు. ఏమయింది అంటూ నేను లేవబోయాను కంగారుగా.

"కూర్చోండి, కదలొద్దు ప్రమాదం" అన్నారు ప్రిన్సిపాల్ గట్టిగా.

బిగుసుకుపోయిన నన్ను ఇద్దరు పోలీస్ ఆఫీసర్లూ జాగ్రత్తగా కుర్చీతో సహా బయటకు మోసుకొచ్చారు. ప్రిన్సిపాల్ రూంకి తీసుకెళ్ళి కాస్త కాఫీ అదీ తాగించారు. కాసేపటి తర్వాత మళ్ళీ తిరిగొచ్చి "అంతా వెతికాం సార్. బాంబు ఎక్కడా కనబడలేదు" అన్నారు ప్రిన్సిపాల్‌తో. నా పక్కలో బాంబు పేలినట్లయింది. అంటే ఈ తుంటరాళ్ళు మాష్టార్ల కుర్చీల కింద. టేబుల్ సొరుగుల్లోనూ బాంబులు కూడా పెడతారన్నమాట. ప్రిన్సిపాల్ నన్ను అనునయిస్తున్నట్టు అన్నారు-

"చూశారా. అంతా మన మాష్టార్ల అనుమానమే. స్టూడెంట్లు అంత నిశ్శబ్దంగా కూర్చున్నారంటే క్లాసులో తప్పకుండా బాంబు ఉంటుందని ఇంతకుముందు రెండు మూడుసార్లు రుజువైందనుకోండి. ఇందాక నాకు ఆ సంగతి తట్టలేదు అయితేమాత్రం ప్రతిసారీ అలాగే జరుగుతుందా ఏమిటి!"

ఆ రోజుకి ఇక నాకు క్లాసులేవు. సాయంత్రం ఇంటికి చేరుకునేప్పటికి పది లంకణాలు చేసిన వాడిలా అయిపోయాను. మళ్ళీ పల్లెటూళ్ళోకి, పాత బళ్ళోకి వెళ్ళిపోదామా మానేసా అనుకున్నాను. కానీ చేపలతో తినబడటం కన్నా తిమింగిలంతో మింగబడటం సుఖం అని మనసు మార్చుకున్నాను.

మర్నాడు మరి కాస్త ధైర్యం కూడదీసుకుని ఇంకో క్లాసుకు వెళ్ళాను. ముందు బెంచీలో మినీ ఫ్రాక్ వేసుకుని ఓ పిల్ల కూర్చుంది. కాళ్ళు కనిపించకూడనంత వరకూ కనిపిస్తున్నాయి. ఏ మాటకామాటే చెప్పుకోవాలి. నాకున్న ఒకేఒక బలహీనత ఆడవాళ్ళు ఏ కొంచెం సెక్సీగా ఉన్న వాళ్ళు కనిపించినా నాకు హిస్టీరియా వచ్చినంత పని అవుతుంది. మనసు మొద్దుబారిపోతుంది. ఏం మాటాడతానో తెలియదు.

నేను పాఠం మొదలుపెట్టబోతూ ఎవడు తుమ్ముతాడో అని ఎదురు చూశాను. కానీ ఎవడూ ఆ పని చెయ్యలేదు. బహుశా అది చాలా అవుట్ డేటెడ్ అయిపోయి ఉంటుంది.

"పాఠం మొదలుపెట్టే ముందు....నా పేరు...." అని ఎఫెక్ట్ కోసం టై సర్దుకున్నాను.

"మా కనవసరం" వెనక బెంచీలో నుండి ఓ అశరీరవాణి.

"పరస్పర పరిచయాలు అవసరం. పోనీ మీలో ఒక్కొక్కరూ లేచి మీ మీ పేర్లు చెప్పండి.

"మీ కనవసరం...." ఇంకోవైపు నుంచీ.

"సరే అయితే. నాకేం, జెల్లో ఖైదీల్ని పిలిచినట్టు నంబర్లతో పిలుస్తాను.... ప్రస్తుతం పాఠం మొదలుపెడతాను...."

"పెట్టు ..." దీర్ఘం తీసిందో ఆడో, మగో తెలీని గొంతు, బ్లాక్‌బోర్డు వైపు తిరిగానో లేదో.

నేను కళ; మనం శాస్త్రం.
—బెర్నార్డ్

* * *

వెయ్యి మంది స్నేహితులు ఉన్నారంటే ఒక్కడూ స్నేహితుడు కాడని అర్థం.
—ఎమర్సన్

"హారతిదే గైకొనుమా... మామా... అందాల రామా." అని రాగయుక్తంగా వినిపించింది వెనక్కి తిరిగిచూసే మినీ ఫ్రాక్ పిల్ల పుస్తకాన్ని హారతి పళ్ళెంలా పట్టుకుని నిలబడింది.

"నాటీజ్ దిస్...." అన్నాను కోపంగా

"పాఠం మొదలెడతానన్నారుగా.... మీ దగ్గర పుస్తకం ఉందోలేదోనని".

"సిడౌన్..." అని కొంచెం చిరాగ్గా ఆ బుక్ అందుకున్నాను.

ఆ మధ్యాహ్నం లంచ్ అవర్లో జువాలజీ లెక్చెరర్ దీప పరిచయమైంది. ఎక్కువగా లాబ్‌లో ఉంటుందట. అందుకే మొదటిరోజు కనబడలేదు. చాలా అందంగా ఉంది. అలాగే మాట్లాడింది కూడా.

"మొదట్లో అందరికీ ఇలాంటివి మామూలే లెండి. ఓ వారం పది రోజులు పోయాక అంతా అలవాటై పోతుంది." ధైర్యం చెప్పిందావె.

"వాళ్ళకా....నాకా...." అన్నాను. అందంగా నవ్వింది. లేబొరేటరీ అంతా చూపించి. అప్పుడప్పుడూ వస్తూండమని చెప్పింది.

బాత్‌రూంలో కూని రాగాలు తీసుకుంటూ స్నానం చేస్తున్నాను. ఎదురుగా అద్దంలో నా లాంటి వాడే ఒకడు నేనేం చేస్తే అది చేస్తున్నాడు. వాణ్ణి వెక్కిరించాను వాడూ అలాగే చేశాడు. కోతిలా. కిచకిచమన్నాను వాడు కూడా. మరు నిమిషంలో ఓ పెద్ద అరుపు వినిపించింది. అదేమిటి నేనలా అరవలేదే....అంటే నా ప్రమేయం లేకుండా అద్దంలో వాడే ఆ రకంగా చొరవ తీసుకున్నాడా!... ఎందుకైనా మంచిదని గబగబా టవల్ చుట్టుకుని బయటికి వచ్చాను అప్పుడే పాపం ఎవరో ఒకావిడ గుమ్మం దాటి వెళ్ళిపోతోంది. మామయ్య. "అరే. ఏవిటి... కాంతం... ఏమైంది. వెళ్ళిపోతున్నా వేమిటి" అంటూ ఆవె వెనక పడ్డాడు

బయట కారిడార్లో లైటువెలుగుతోంది. మామయ్యతో నా సిగ్నల్స్ అరేంజ్‌మెంట్ గుర్తొచ్చింది. పాపం ఆయన తప్పేముంది. ఛ...ఛ... నాకు మరీ నిర్లక్ష్యం యెక్కువ.... యోగి వేమనలా బాత్‌రూం తలుపు వేసుకోకుండా స్నానం చెయ్యడం యేమిటి నన్ను నేను యెంతో సేపు తిట్టుకున్నాను

క్లాసులు రానురాను మరింత అధ్వాన్నంగా తయారవుతున్నాయి. ఏ ఒక్కడూ పాఠం వినడు. ఆ రోజు అసలే తిక్కగా వుంది. అటెండెన్స్ తీసుకుని పుస్తకాలు అందుకోబోతుంటే- టేబుల్ చివర వున్న యేమో కంగుపడి కొన్నిటిలో నుండి విడికాగితాలు చెల్లాచెదురయ్యాయి. టేబుల్ పక్కన కూర్చుని వాటిని ఏరుకుంటు నాను ఎదురుగా కాళ్ళూపుతూ మినీ ఫ్రాక్ పిల్ల నాకు ఒళ్ళుంతా గగుర్పాటు. ఇంతలో గుమ్మంలో నుంచి ఓ అరుపు..

"ఏడిరా! వంకాయ్‌గాడింకా రాలేదా"

అంటే నా నిక్‌నేమ్ వంకాయన్న మాట. మెల్లగా లేచి నిలబడ్డాను. వాడు నన్ను చూసి బిత్తరపోయి కాసేపు మిమిక్రీ చేసి "అబ్బే ఏం లేదు... మిమ్మల్ని కాదుసార్. మా ఫ్రెండ్ ఒకడికి వంకాయ కూరంటే చాలా యిష్టం అందుకని... వాడు... వాడింకా రాలేదేమిటాఅని ...."

"షటప్ అండ్ టేకియువర్ సీట్."

వాడు పిల్లిలావెళ్ళి తన చోటో కూర్చున్నాడు.

క్లాస్ సగం జరిగిన తర్వాత మూడో బెంచీలో ఒకడు కాళ్ళు ముందు బల్ల మీద పెట్టుకుని. చొక్కాగుండీలు ఊడదీసుకుని హాయిగా వెనక్కివాలి. నన్ను తినేసేలా చూస్తున్నాడు. దువ్వెన తీసి తల దువ్వుకుంటున్నాడు.

"ఇదిగో... నీ పేరేమిటో నాకు తెలిదుగానీ సరిగ్గా కూర్చో.... ఇది సినిమా హాలు కాదు. బార్బరుషాపు అసలేకాదు... ఆ దువ్వెన జేబులో పెట్టుకో... రేప్పొద్దున ఎవరికైనా క్షవరం చేసేపుడు పనికొస్తుంది" అన్నాను.

"మైండ్ యువర్ ఓన్ బిజినెస్...." అన్నాడు వాడు మండిపోతూ

"అదే ప్రస్తుతం నేను చేస్తున్నది.'

"పాఠాలు చెప్పడం వరకే మీ బాధ్యత ... మిగతావి మీ కనవసరం."


"నా బాధ్యత లేవిటో నాకు తెలుసు... మర్యాదగా కాళ్ళు తియ్."

వాడు నా వైపు పోవోయ్ పుల్లాయ్ అన్నట్టు చూశాడు. ఈ సారి కాళ్ళు ఆడించడం కూడా మొదలు పెట్టాడు.

వాడి దగ్గరకు వెళ్ళి చొక్కా పట్టుకున్నాను. వాడూ నా అంత ఉన్నాడు. కానీ నాకు- వాడికి లేని అధికారం ఉంది. ఆ బలంతో వాణ్ణి ఈడ్చుకుంటూ గుమ్మం దగ్గరకి తీసుకొచ్చి బయటికి తోసి తలు


దీపావళి శుభాకాంక్షలతో

అరవింద
పార్‌బాయిల్డ్
మోడరన్
రైస్‌మిల్




మేనేజింగ్ పార్ట్‌నర్స్

ఇడుకుళ్ళ సురేందర్

మాదం ముత్తయ్య

ఎర్ర్యాలగూడ
-508 207.

Phone : 136



కాంతి రేఖలు

ఫొటో : పీలర్కినారాజు, విశాఖపట్టణం

# దీపావళి

చీకట్లు తొలగించేది –
వాకిళ్ల వెలిగించేది –
దీపావళి! అవే జోతులు!
బాణసంచాల మోతలు!!

ఉన్నతాశయాలవలె నింగి
కెగిరే పేక జువ్వలు!
ఉత్తమ భావాలటు లుపొంగే
చిచ్చుబుడ్ల రవ్వలు!!
దురహంకార హుంకారాలు
టపాకాయల హోరులు!
కుటిల వర్తన వర్తులు
సిసింద్రీల వంకర పచారులు!!
కాకరులు– పడుచువారి
చూపుల మెరిసే సిగ్గులు!
మతాబులు– చిన్నపిలల
నవ్వుల విరిసే సిగ్గులు!!
కొందరి కీనాడు సంవత్సరాది!
అందరికీ సర్వసంపత్సంపాది!!
దీపావళి ప్రజా జీవితాల
తావాల హరిసింది!

—డాక్టర్ వింజమూరి

పేశాను కాసంతా కిక్కురుమనకుండా అయిపోయింది

"మీకేదో నేను భయపడి ఊరుకుంటున్నాననుకోకండి. మంచితనం వేరు. అసమర్థత వేరు. రెంటినీ ఒకటే అని పొరపాటుపడితే మీ మిత్రుడికి జరిగిన సన్మానమే మీకూ జరుగుతుంది. మేమిక్కడ చెప్పే పాఠాలు రేపొద్దున మీకెందుకూ పనికిరావు. అవి మీకు తిండిపెట్టవు. ఉద్యోగాలు వెదకవు మీరు వాటిని వినకపోతే నాకు కించిత్తు బాధ కూడా లేదు. కానీ సంస్కారం, సభ్యత నేర్చుకోండి. భవిష్యత్తులో మిమ్మల్ని ఓ మనిషిగా తీర్చిదిద్దేవి అవే. మీరు బయటకు వచ్చి కెళ్ళే డిగ్రీ కాగితాలు ఇవి తోడురాకపోతే గడ్డిపోచ విలువ కూడా చెయ్యవు. మీ మీద మీ తల్లిదండ్రులు తగలబెట్టే డబ్బుకు ఆ కాస్త న్యాయం అయినా చేకూర్చండి– గురువును అవమానించడం ఈ తరం సంప్రదాయం కావచ్చు కానీ, దానివల్ల మీకేమైనా లభిస్తే, ఓ క్షణికమైన, క్షుద్రమైన ఆనందం మాత్రమే. క్లాసు మొత్తానికీ హీరో అనిపించుకోవాలని ప్రయత్నించిన మీ కొలీగ్‌లా ప్రవర్తించి అభాసుపాలు కాకండి. నాదీ మీ తరమే మీలో ప్రవహించే నెత్తురే నాలోనూ ప్రవహిస్తోంది. మీలాగే నేనూ తొందరపడితే మిమ్మల్ని కాలేజీనుంచి డిబార్ చేయించగలను. ఆ అధికారాన్ని వుపయోగించుకోవడానికి నేను జంకను. టేక్ కేర్."

క్లాస్ మొత్తం మంత్రముగ్ధులై పోయారు. ఆ తర్వాత వాళ్ళకు పాఠాలు చెప్పడం నాకు నల్లేరు మీద బండి నడకై పోయింది. కానీ నా విశ్వాసాన్ని దెబ్బతీసే సంఘటన మరో క్లాస్‌లో కొద్ది కాలానికే జరిగింది. ఆ రోజు ఓ ఇంపార్టెంట్ టాపిక్ మీద లెక్చర్ ఇస్తున్నాను. వెనక బెంచీలో నుండి సన్నగా పొగ వస్తోంది. వెంటనే లేచి అక్కడికి వెళ్ళాను సిగరెట్ కాలితో నలిపేసున్నాడొకడు.

"వాటీజ్ దిస్" అడిగాను కోపంగా.

వాడు నోరు తెరవక తప్పలేదు అందులో నుండి సిగరెట్ పొగ బైటికి రాక తప్పలేదు. నేను సంజాయిషీలేం అడగలేదు చాచి వాడి లెంపమీద ఒక్కటిచ్చుకున్నాను. దెబ్బతో వాడి కళ్ళు బైర్లు కమ్మినట్టున్నాయి.

"గెటౌట్" అన్నాను.

వాడు కదల్లేదు. మిర్రిమిర్రి చూస్తున్నాడు.

"వెళ్తావా. ప్యూన్‌ని పిలిపించనా." అరిచాను.

మెల్లగా క్లాస్ మొత్తం లేచారు. ఒక్కొక్కరుగా అందరూ బయటికి నడిచారు ... అవసరం లేనిచోట ఐకమత్యం కనిపించేది ఒక్క కాలేజీల్లోనే నేమో. తర్వాత తెలిసింది నాకు. వాడు ఆ కాలేజీ సెక్రటరీ అనీ. క్లాసులో సిగరెట్ కాల్చగలనని పక్కవాడితో పందెం కాశాడని.

రెండు రోజులపాటు వాళ్ళు నా క్లాసులో కూర్చోలేదు. ఆ తర్వాత ప్రిన్సిపాల్ నన్నూ వాళ్ళనీ పిలిచి రాజీ చెయ్యడంతో ఆ గొడవ తాత్కాలికంగా ముగిసింది. కానీ, వాళ్ళు మాత్రం నన్ను శత్రువుగా చూట్టం మానలేదు.

మళ్ళీ క్లాసులు క్రమంగా నా చేయి దాటిపోసాగాయి ఒక క్లాసులో ఎవడో లేచి "మాసారూ చిన్న రిక్వెస్టు మీ రందుకంత గట్టిగా అరిచినట్టుగా పాఠం చెబుతారు. మాకు చెవుడేం లేదు. అదీ గాక మీరంత గట్టిగా మాట్లాడుతుంటే మాకు పక్కవాళ్ళ మాటలు కూడా వినిపించడం లేదు దయచేసి మెల్లగా చెప్పండి." అన్నాడు ఓ రోజు.

వాడికి ఏం సమాధానం చెప్పాలి?

* * *

దీపకూ, నాకూ పరిచయం పెరుగుతోంది ఆ రోజు డిన్నర్‌కు పిలిచింది నన్ను. కాలేజీకి దగ్గరోవున్న ఓ మూడు వాటాల డాబా యింట్లో ఓ చిన్న పోర్షన్‌లో వుంటోంది తను ఆ రాత్రి తొమ్మిదింటికి నీట్‌గా తయారై వెళ్ళాను.

"రండి .. రండి ఆహ్వానించిందామె. "మా అమ్మగారు" పరిచయం చేసింది.

పరస్పర నమస్కారాలయ్యాయి కాసేపు కబుర్ల తర్వాత భోజనానికి కూర్చున్నాం. నా కుర్చీ కెదురుగా గోడమీద ఓ ఫోటో. దానికో దండ, అగరొత్తులు. ఆ ఫోటోలో భయంకరంగా కనపడే వ్యక్తి. ఇంతింత కళ్ళతో 'ఎవర్రా నువ్వు రాస్కెల్' అంటూ మీదకొచ్చి తంతాడేమో నని పించేట్టు. ఆ ఫోటో ఇంట్లో ఉన్నంత కాలం ఈ ఆడవాళ్ళ రక్షణకేం లోపం లేనట్టుంది.

దీప చెప్పింది. ఆ వ్యక్తి వాళ్ళ నాన్నగారు. ఫారెస్టు రేంజర్‌గా పనిచేసి ఐదేళ్ళ క్రితం హృద్రోగంతో మరణించారట. వెనక స్థిరాస్తి బాగా ఉండడంతో జరుగుబాటుకేం లోటులేదు. కేవలం సరదా కోసం ఉద్యోగం చేస్తోందట

పదకొండు గంటల ప్రాంతంలో వాళ్ళ దగ్గర సెలవు తీసుకుని ఇంటికి వచ్చేశాను. కొన్ని రోజులు గడిచాక ఓ రోజు తను కాలేజీలో అడిగింది. "ఏమిటి యెప్పుడూ మీరు మీ యింటికి కనీసం కాఫీకైనా తమ్మనరూ!"

"బ్రహ్మచారి కొంప నాది మీ రోసా నంటే అంతకన్నా భాగ్యమేముంటుంది. సాయంత్రం రెడీగా వుండండి. వచ్చి తీసుకెళ్తాను" అన్నాను.

ఆ సాయంత్రం తనొక్కతే వచ్చి కారెక్కి కూర్చుంటే "అదేవిటీ మీ అమ్మగారు రావటంలేదా" అడిగాను.

"తనెందుకూ మన మధ్య ...." అంది.

కారు సగం దూరం వెళ్ళిన తర్వాత గానీ నాకు ఆ మాటలకర్థం బోధపడలేదు. ఆడవాళ్ళను అర్థం చేసుకునే విషయంలో నేను కొంచెం లేటు. ఆమె వైపు తిరిగి చూశాను. రతీదేవిలా నా పక్కనున్న ఈమెను జీవితాంతం అలాగే కూర్చోబెట్టుకోగలిగితే? అంతకన్నా కావలసిందేముంది!

"సింప్లీ మార్వెలెస్" అంది నా చిన్న బంగళాను, దాని ప్రవసీని చూసి.

"ఏం తీసుకుంటారు... కాఫీ.. టీ. బోర్నవిటా, ఓవల్టీన్. కోక్, గోల్డ్ స్పాట్?" అన్నాను హడావిడిగా.

"ఇంతకు ముందు మీరేదైనా హోటల్లో పని చేశారా" నవ్వుతూ అందామె.

నేనుకూడా నవ్వాను 'కాఫీ తీసుకురానా' అంటూనే కిచెన్ లోకి నడిచాను. నావెనకాలే వచ్చింది తను, ఏవో కబురు చెబుతూ. మా కిచెన్ కొంచెం ఇరుకు. ఒకరికొకరు తగలకుండా అటూ, ఇటూ తిరగడం సాధ్యం కాదు.

"ఆ కాఫీపొడి డబ్బా ఇలా అందుకోండి. అక్కడ పైఅలమారాలో ఉంది" అన్నాను నేను పాలలో పంచదార వేస్తూ.

మునికాళ్ళమీద లేచి పైకి రెండుచేతులూ చాచి డబ్బా అందుకుంటుంటే పైటజారి పోయింది. అది సర్దుకోవాలా, డబ్బా వదిలేయాలా తెలియనట్టు ఓ క్షణం అలాగే నిలబడింది. అబ్బ....ఏం భంగిమ....మై గుడ్‌నెస్....కళ్ళు గట్టిగా మూసేసుకున్నాను. కాని పంచదార వేయడం మాత్రం మానలేదు.

"ఏవిటి కళ్ళు మూసుకున్నారు" అంది కొంగు నోట్లో దోపుకుంటూ.

"అబ్బే ...ఏం లేదు...." అన్నాను తడబడుతున్న గుండె, గొంతులతో.

"కాఫీ నాకేనా" కప్పు అందిస్తున్న నన్ను అడిగింది.

"లేకపోతే మరి నాకా...."

"అహా, ఎలా కుదిరిందో ముందు టేస్ట్ చెయ్యరూ..." అంటూ నా నోటి దగ్గర కప్పుపెట్టి తాగించింది. కీలో పంచదార మొదటి సిప్‌లో నా గొంతులోకి వెళ్ళిపోయి మింగుడు పడక ఉక్కిరిబిక్కిరయ్యాను.


"అయ్యో తెలివి.... కాఫీ అలాగేనా చెయ్యడం.... పదండి పదండి చాలా కష్టపడ్డారు గానీ, నేను కలుపుకొస్తాను."

"నేనూ ఇక్కడే ఉంటాను" అన్నాను మారాం చేస్తున్నట్టు.

"ఉండండి.... నాదేం పోయింది. మీరు నా ఎదురుగా ఉంటే కాఫీ ఇందాకటిలాగే తయారవుతుంది."

ఈ వాక్యం ఆవిడ వెళ్ళిపోయిన అరగంటగ్గానీ నా కర్థం కాలేదు.

దీపావళి శుభాకాంక్షలు!



సోఫాలో దాదాపు నన్నానుకుని కూర్చుని కబుర్లు చెబుతూంటే తాగుతున్న కాఫీ విస్కీలా అయిపోయి మత్తెక్కి, ఆమె కళ్ళలోకి సజెస్టివ్‌గా చూశాను. ఆ భాష మగవాళ్ళ కన్నా బాగా ఆడవాళ్ళకే అర్థమౌతుందేమో. మాట్లాడే విషయాన్ని ఆపేసి సిగ్గుతో తల దించుకుందామె. నా ఒళ్ళు పులకరించింది.

"ఇల్లా మాదువుగా నిరా." మొదటి సారిగా ఏకవచనం. అప్పుడే ఆమె మీద నా అధికారం. అందించిన నా చేయిని అందుకోవడానికి వెనకాడలేదామె.

* * *

మామయ్య నాకిచ్చిన కారు ఇక్ష్వాకుల కాలం నాటిది. అది నడుస్తుంటే సౌండు రాని పార్టు అంటూ ఏదీ వుండదు. నిజానికి ఏ మ్యూజియంలోనో యాంటిక్‌గా పెట్టవలసిన కారు మామయ్య అనేవాడు- మీ అత్తకూ దీనికీ తేడా లేదురా, ఇంట్లో అదీ, బయట ఇదీ ఎప్పుడూ సణుగుతూనే వుంటారు అని. అందుకే కనీసం ఓ పోరునైనా తగ్గించుకుందామని దీన్ని మూలపడేశాడు. నడిచినంతకాలం నడుస్తుంది. ట్రబులివ్వగానే నేను కూడా దాన్ని కిలోల లెక్కన పాతసామాను వాడికి అమ్మేద్దామనే ఉద్దేశ్యంతో తీసుకున్నాను. విచిత్రమేమిటంటే అది ఇంతవరకూ ఏం ట్రబులివ్వలేదు. పిండిమరలా రొదపెట్టినా గమ్యం చేరుస్తూనే వచ్చింది. మామయ్య ఎందుకైనా మంచిదని ఆ మధ్య దాని ఇన్సూరెన్స్ రెన్యూ చేయించబోతే, ఆ ఏజెంటు 'ఛ జోకులెయ్యకండి మేష్టారూ' అన్నాట్ట.

ఓ రోజు సాయంత్రం నేను కాలేజీ వదిలి, పార్క్ చేసినచోట చూస్తే కారు లేదు. అది ఉండవలసిన స్థానంలో కొన్ని ఇనుప ముక్కలూ, రబ్బరు చెక్కలూ, ఇంజన్ తాలూకు అవశేషాలు ఉన్నాయి. కొట్టవచ్చినట్టు వాటి మధ్యలో ఓ మందమైన తెల్లటి కార్డు. తీసి చదివాను. 'మీకెన్నోసార్లు చూచాయగా చెప్పాం.... ఆ కారు మోతతో మమ్మల్ని హింసించవద్దనీ. మాకు దాన్ని చూసేనే పూనకం వస్తోందనీ. మీరు వినలేదు. పర్యవసానానికి క్షమించాలి. స్టూడెంట్స్.'

హమ్మయ్య అనుకున్నానను కుంటాను. ఎందుకైనా మంచిదని ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళి విషయం చెప్పి ఆ కార్డు ఇచ్చాను. ఆయన కుర్చీలోంచి లేచి నిలబడి "మీరేం వర్రీ అవకండి.... నేను ఎంక్వైరీ చేస్తాను" అన్నారు. కానీ, ఆయన సంతోషాన్ని మాత్రం కప్పిపుచ్చుకోలేకపోతున్నారు. పాపం ఆ కారు మోతతో విసుగెత్తిపోయిన వాళ్ళలో ఆయన కూడా ఒకరు.

దీపా, నేనూ ఆ రోజు కలిసి కాలేజీకి వెళుతున్నాం. మెయిన్ గేటు దాటుతుండగా వెనక గుంపులో నుండి ఎవడో అన్నాడు. "వంకాయ్‌కి టొమాటో జోడీ అయిందిరోయ్" మిగతా వాళ్ళంతా పగలబడి నవ్వారు. దీప మొహం నిజంగానే టొమాటోలా ఎర్రగా అయిపోయింది. నేను వెనక్కి తిరిగి వాళ్ళ దగ్గరకు నడిచాను.

"ఎవడాకూసింది.." అన్నాను చేతులు మడుస్తూ. నాకీ మధ్య రౌడీ లక్షణాలు వచ్చేస్తున్నాయి.

"కూతలు పక్షులు మాత్రమే కూస్తాయి గురువుగారూ మనుషులు మాటలాడెదరు" గ్రాంధికంలో ఏడిశాడొకడు.

"ఒళ్ళు దగ్గర పెట్టుకోండి. నోటికెంతొస్తే అంత మాట్లాడటం ఒంటికి మంచిది కాదు."

"కాస్త గుర్రాన్ని కట్టెయ్యండి మాసారూ. ఇది క్లాస్ రూం కాదు మీ అధికారం చెల్లడానికి మనం ప్రస్తుతం కాలేజీ కాంపస్ బయట ఉన్నాం. కాబట్టి మీరన్న మాటలు మా కన్నా మీకే బాగా వర్తిస్తాయి. అయినా ఆవిడను వెంటబెట్టుకుని కృష్ణా బేరేజ్ మీద షికార్లూ, దుర్గగుడి చుట్టూ ప్రదక్షిణాలూ, ఊర్వశిలో సెకండ్ షోలూ, ఎగ్జిబిషన్లూ తెగ తిరిగినపుడు లేని తప్పు మేమంటే వచ్చిందా! అంత సరదాగా ఉన్నవాళ్ళు, మాట పడకూడదనుకున్న వాళ్ళు పెళ్ళి చేసుకోవచ్చుగా!" అన్నాడు ఒకతను.

అదే మాట ఆ సాయంత్రం దీప కూడా అడిగింది, చిన్నబోయిన మొహంతో. కాదనడానికి నాకు కారణాలేం లేవు. వాళ్ళ అమ్మగారితో మాటాడతాననీ, త్వరలోనే రిజిష్టర్ మారేజ్ చేసుకుందామనీ చెప్పాను.

మామయ్య దురదృష్టం ఏమిటోగానీ, నేనుంటున్న ఇల్లు ఆయనకు పెద్దగా ఉపయోగపడలేదు. ఒకటి రెండుసార్లు పేకాట, మందు పార్టీలకు మినహాయించి, ఎప్పుడూ ఏదో అవాంతరమే. బయట వరండాలో లైటు వెసి వచ్చాను. భోజనం చేసి పుస్తకం పట్టుకుని ఓ గంట చదివానో లేదో తలుపు తట్టిన చప్పుడు. మామయ్య అయితే బాగుండును అనుకుంటూ తలుపు తీశాను. ఎదురుగా మినీ స్కర్ట్ పిల్ల — నిర్ఘాంతపోయాను. ఇంత రాత్రి వేళ నేను గమనించలేదు గానీ బయట ఉరుములూ, మెరుపులతో వర్షం కురుస్తోంది. ఆ పిల్ల పూర్తిగా తడిసిపోయి వుంది అదేమిటో ఆ అమ్మాయి చూపులు ఎదుటి మనిషిని కోరుక్కు తినేసేట్టుంటాయి. మగతనం ఉన్నవాడికెవడికైనా ఆ పిల్ల కళ్ళల్లోకి చూసి కౌగిలించుకుని ముద్దు పెట్టుకోకుండా నిగ్రహించుకోవడం కష్టమేనపని.

"మాసారూ. రేపు మీరు కృష్ణానది ఒడ్డుకు రాగలరా" అంది గుమ్మాని కానుకుని అలవోకగా చూస్తూ.

"ఎందుకు?" అనగలిగాను బలవంతం మీద — 'అలాగే తప్పకుండా' అని వచ్చేస్తున్న మాటల్ని తొక్కిపట్టి.

"ఎందుకో మీకే తెలుస్తుంది వస్తే. అదేమిటో యిక్కడే చెప్పి సస్పెన్స్ పాడు చెయ్యడం నా కిష్టంలేదు. అన్నట్టు వొంటరిగా రమ్మని ప్రత్యేకించి చెప్పక్కర్లేదుగా. వస్తాను గుడ్‌నైట్."

వర్షపు జల్లు మొహంమీద కొట్టడంతో తలుపు మూశాను.

ఆ అమ్మాయి వెళ్ళిపోయిన మరుక్షణం నుంచీ నేను మర్నాడు సాయంత్రం కోసం యెదురుచూట్టం మొదలెట్టాను. ఎన్నో యుగాల తర్వాతగానీ ఆ ఘడియ రాలేదు. ఓ జంట గులాబీని జాగ్రత్తగా తెంపి నలిగిపోకుండా పట్టుకుని ఆమె చెప్పిన చోటికిచేరుకున్నాను. పెద్ద జామతోట అది. దాన్ని ఆనుకుని వరసనే అరటిచెట్లూ, అందులో కాపలాకోసం యెవరో వేసుకున్న గుడిసె. దాన్ని దాటితే మెత్తటి యిసుక. ఆ తర్వాత నిరంతర ప్రయాణీకురాలు కృష్ణవేణి. అస్తమిస్తున్న సూర్యుణ్ణి చూస్తూ ఏవో వూహల్లో తేలిపోతున్న నన్ను వెనకనుంచి కళ్ళు మూసింది మినీస్కర్ట్ పిల్లేనని తెలుసు.

"ఏమిటీ సంగతి?" అన్నాను సాధ్యమైనంత మృదువుగా ఆ చేతుల్ని విడదీస్తూ.

"పాపం.... ఏం తెలియని పసివారు మా మాసారు" అంటూ నా ముక్కు పట్టుకుని ఊపుతూ. ఆడవాళ్ళ అంతర్యాన్ని అర్థం చేసుకోవడంలో నేను ట్యూబ్ లైటునే అంటానా కాస్సేపటి తర్వాతైనా వెలుగుతాను. అయితే, ఆ అమ్మాయి మాటలు నాకు అర్థమై, దీప జ్ఞాపకాలు నా చుట్టూ కవచాన్ని నిర్మించేప్పటికే ఆ అమ్మాయి నా ఒళ్ళో వుంది తినేసేట్టు చూస్తూ.

"దేవుడా నాకు నిగ్రహం ప్రసాదించు" అనుకున్నాను కళ్ళు మూసుకుని. నా పెదవుల మీద తియ్యటి మరో జల.

## సైనా, మీరాఖాన్‌గారూ!

ఆమ్‌స్టర్‌డామ్ కాలవల
వలయాల్లో చిక్కుకుని
సూర్యుని బోటు
దారి తప్పిపోయినట్లుంది.

గట్లపై
జిరేనియమ్ పూల
రంగురంగుల దొంగ సిగ్నల్స్
కంగారు పెట్టినట్లున్నాయి.

వీధుల తాళ్ళని
కాలువ వేళ్ళు
చిక్కగా
పేనుతున్నాయి.

సూర్యుని బోటు కదల్దు
ఎంతకీ సంధ్య వాలదు
ఇస్మాయిల్‌కి సంధ్యార్చన వేళ
మించిపోతోంది
ఏం చేయాలో తోచదు.

అప్పుడు
ప్రభావంతుడైన మీరాఖాన్
తవశ్శక్తినంతా ధారపోసి
తన అద్దాల గోడకి
వేలాడదీసిన వరదాచ
విశాలంగా విస్తరింపచేసి
సూర్య నౌకకి
తెరచాపగా
తగిలించాడు.

తస్మాత్ సూర్యాస్తమయ మవగా
ఇస్మాయిల్ సంధ్య వార్చాడు.

—ఇస్మాయిల్

గోవింద్. నా బ్రహ్మచర్యం నేటితో సరి. నా చేతులు రెండిటినీ తన భుజాల మీద వేసుకుని "కళ్ళు తెరవండిమాస్టారూ" అంది నా తలను కొంచెం వంచి.

లోనెక్ లోయల లోతుల్లో నా చూపులు చిక్కుపడి నా మస్తిష్కం స్తంభించి.... నేనేం చెయ్యబోతున్నాను?

హఠాత్తుగా నన్ను వదిలించుకుందామె.

"ఒక్క క్షణం. ఇపుడేవస్తాను. మంచి నీళ్లుతాగి." అనినా సమాధానంకోసం చూడకుండా అరటి తోటల్లో కనిపించే పాక దగ్గరికి పరుగెత్తింది.

సాయం సంధ్య నిశీధి కౌగిట్లోకి మెల్లిగా ఒదిగిపోతోంది. అరుణ వర్ణంతో కృష్ణ కిలకిలా నవ్వుతోంది. ఎదురు చూస్తున్న నా చూపులు చీకటిలో ఓడిపోయాక గని నాకు గుర్తు రాలేదు, ఆ అమ్మాయి వెళ్ళి చాలా సేపయిందని. మెల్లగా లేచి పాక వైపు నడిచాను. అక్కడ నరసంచారమే లేదు. పాడుబడిపోయి వుందది. నాకు కంగారెక్కువైంది. ఏం చెయ్యాలో తోచలేదు మరి కాస్సేపు అక్కడే అటూ, యిటూ వెదికి అదురుతున్న గుండెలతో యింటికి చేరుకున్నాను. ఆ అమ్మాయి పిచ్చిదా! నన్ను ఫూల్‌ని చెయ్యడానికి ట్రై చేసిందా. కనీసం ఈ రోజు ఏప్రిల్ ఫస్టయినా కాదే.

తలుపుతెరిచిననేనుఅవాక్కైపోయాను. సోఫాలో మామయ్య. ఒళ్ళో యెవరో ఓ అమ్మాయి. నన్ను చూడగానే కంగారుపడి, చీర సర్దుకుంటూ అటు తిరిగి నిలబడింది. మామయ్య ఎక్స్‌ప్రెషన్స్ అనిర్వచనీయం.

"అయాం సారీ." అని తలుపు మూసి తిరిగి వచ్చేశాను. సెకండ్ షో చూసి ఎప్పటికో ఇంటికి చేరుకున్నాను.

మూడు రోజుల తర్వాత కాలేజీ కాంటీన్‌లో కాఫీ తాగుతున్నాం నేనూ, దీపా. ఈ రెండు రోజులూ నా మనసు మనసులో లేదు. ఆ మినీ స్కర్ట్ అమ్మాయి కనబట్టం లేదు. క్లాసులో ఎవరైనా, ఏమని అడగను. మేము లేవబోతుండగా ఓ స్టూడెంట్ మా దగ్గరికొచ్చి దీపకు ఏదో కవరిచ్చి వెళ్ళిపోయాడు. మా వంశంలోని మగవాళ్ళ ఏకపత్నీ వ్రతం గురించి ఏకధాటిగా ఇసున్న ఉపన్యాసం ఆ పేపి వాణ్ణి అనుమానంగా చూశాను. నా క్లాసులో సిగరెట్ కాల్చింది వాడే. వీడికి దీపతో ఏం పని?

"ఏమిటది" అంటూఆసక్తిగా ముందుకు వంగిన నా మొహంమీద ఆ కవర్ విసిరి కొట్టి గబగబా వెళ్ళిపోయిందామె. కింద పడిన ఫొటోలు తీసి చూస్తున్న నాకు మతి పోయింది. మినీస్కర్ట్‌పిల్ల వర్షం రాత్రి నా గుమ్మం దగ్గర నిలబడ్డం దగ్గర్నుంచీ కృష్ణానది ఒడ్డున నన్ను తన గుండెలకు హత్తుకునే వరకూ చాలా క్లియర్‌గా, పర్ఫెక్ట్‌గా వచ్చాయి ఫొటోలు. ఎవడు తీశాడోగానీ మంచిఫొటోగ్రాఫర్ "ఫొటోగ్రాఫర్ నితర్వాత పొగుడుదువుగాని ముందు దీపసంగతి ఆలోచించు" అంది మెదడు.

నీరసంగా కుర్చీలో కూలబడ్డాను. ఇన్ని తెలివితేటలు స్టూడెంట్లకెలావస్తాయి. వీటిలో యెన్నోవంతు చదువులో చూపించినా డిస్టింక్షన్ వస్తుందే!

ఇప్పుడు దీపనెలా నమ్మించడం?

భయపడుతూనే వాళ్ళింటికి వెళ్ళాను. నన్ను రక్కింది, పీకింది, ఫర్నిచర్ విరగొట్టింది. గ్లాసులూ, ప్లేట్లూ గాల్లో నాట్యమాడాయి కాసేపు. ఇంకో నిమిషం అక్కడుంటే కాళ్ళు విరగ్గొడతానంది. ఆమె శక్తి మీద నాకేమాత్రం అనుమానం లేదు గనక నోరు మూసుకుని బయటపడ్డాను. బజార్నుంచీ వస్తూ వాళ్ళమ్మగారు కనిపించింది.

"అప్పుడే వెళ్ళిపోతున్నారేం బాబూ" అంటూ.

బలుసాకు తినడానికి అందామని నోటిదాకా వచ్చి "అబ్బే ఏం లేదండీ.... చిన్న పని వుండి" అని తప్పించుకునివచ్చేశాను.

క్లాస్ రూం నిశ్శబ్దంగా ఉంది. నాగొంతు కంచు గంటలాగా నాకే ముచ్చటగా వినిపిస్తోంది. అందరూ చెవులప్పగించి వింటున్నారు. ఒక్క వాక్యం మిస్సయితే ఓ రత్నాన్ని పోగొట్టుకున్నట్టే. అన్నంత జాగ్రత్తతో. ఎవరూ ఈలలు వెయ్యడం లేదు. కోతి పనులు చెయ్యడం లేదు వెకిలిగా ప్రవర్తించడం లేదు. ఎదురు తిరిగి తలపొగరు సమాధానాలివ్వడంలేదు. ప్రశ్నలు వెయ్యడం లేదు

నిశ్చలంగా వున్న నీటిని కోసుకుని దూసుకుని వెళుతున్న కత్తి పడవలా చురుగ్గా సాగుతోంది పాఠం.

సముద్రంలో ఓడకన్నా కాలవలో పడవ క్షేమం. మునిగే అవకాశాలు తక్కువ.

అవును మరి.. ఇది పీడకలలాంటి నా మూడు నెలల కాలేజీ ఉద్యోగం కాదు.

నా పల్లెటూళ్ళో, పాతబళ్ళో వెనకటి బడిపంతులు జీవితం.

క్లాస్ రూంలోనూ, బయటా బండరాళ్ళెంత అందంగా వున్నాయి!

("జేకిట్ ఈజీ ప్రొఫెసర్" అనే ఇటాలియన్ చిత్రం ఆధారంగా.)